PRGI No. : TGTEL/26/A1259

హమారా చార్మినార్

వార్త పత్రిక తెలుగు దినపత్రిక

HAMARAA CHARMINAR VARTAPATRIKA TELUGU DAILY

ప్రచురణ : మంచిర్యాల
PUBLISHED FROM MANCHERIAL

సంపుటి 01, సంచిక 266
VOLUME : 01 ISSUE : 266

శనివారం 21-11-2026 ఎడిటర్ : మొహమ్మద్ ఫెరోజ్ పేజీలు : 4వెల: 2రూ
SATURDAY, 21-11-2026 EDITOR:MOHAMMAD FEROZ ,PAGES :4,PRICE :2/



రాష్ట్రాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెట్టొద్దు

మంత్రులను ఉద్దేశించి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

సొంత ప్రభుత్వం తీరుపై మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి

గత కేసీఆర్ ప్రభుత్వంలా కాకుండా నిజాయతీగా పాలన సాగించాలని హితవు

కొడంగల్‌కు వేల కోట్ల నిధులు ఇచ్చి మునుగోడును విస్మరించారని ఆరోపణ




తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వం, మంత్రుల పనితీరుపై మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలనలో పారదర్శకత ఉండాలని, రాష్ట్రాన్ని పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టవద్దని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి దాదాపు రూ. 10,000 కోట్ల వరకు నిధులు కేటాయిస్తూ, తీవ్ర వెనుకబడిన మునుగోడును విస్మరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. మునుగోడులో రోడ్లు, సాగునీటి పనులు, చౌటుప్పల్‌లో 100 పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులు నిధుల కొరతతో ఆలస్యమవుతున్నాయని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించిన రాజ్‌గోపాల్ రెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులైనా నిజాయతీగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని దొంగలకు, పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టకండి. నిజాయతీగా, అవినీతి లేకుండా పాలన చేస్తున్నారా లేదా అనేది ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలి అని మంత్రులకు హితవు పలికారు.సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా ప్రభుత్వంపై వరుసగా ఈ తరహా వ్యాఖ్యలు చేస్తుండటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

దమ్ముంటే సిద్దిపేటలో పోటీ చేయాలి'..

సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్

ఎన్నికల్లో తనతో పోటీకి రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. దమ్ముంటే సిద్దిపేటకు వచ్చి పోటీ చేయాలని ఛాలెంజ్ చేశారు.





హైదరాబాద్, నవంబర్ 20: ఎన్నికల్లో తనతో పోటీకి రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. దమ్ముంటే సిద్దిపేటకు వచ్చి పోటీ చేయాలని ఛాలెంజ్ చేశారు. నీళ్ల విషయంలో నాడు.. నేడు కాంగ్రెస్సే ద్రోహం చేసిందని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా ఆధారాలు బయటపెడతానన్నారు. రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌తో తన ఎత్తు గురించి.. కేటీఆర్ గడ్డం గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారుసిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగంలో అబద్ధపు మాటలు.. టన్నుల కొద్దీ బూతులు ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సభ కోసం 26 నియోజకవర్గాల నుంచి జనాన్ని తరలించారని తెలిపారు. సీఎంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే విమర్శలు చేస్తున్నారని... అవినీతి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ నీటిని ఏపీకి తరలిస్తూ జలదోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.

నిన్న సభలో కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తన పేరును 140 సార్లు చెప్పారని మాజీ మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అంచున ఉందనడానికి నిన్నటి సభ నిదర్శనంగా చెప్పుకొచ్చారు. స్వాతి ముత్యంలో కమలహాసన్‌ను మించిన నటుడు రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. తాము రాజీనామా చేశాక పోతిరెడ్డిపాడు జీవో వచ్చిందని.. అబద్ధాలు చెప్పిన రేవంత్ రెడ్డి ముక్కు నేలకి రాసి క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి పాలనలో క్రైస్తవులు, దళితులపై దాడులు పెరిగాయి: కేఏ పాల్

హైదరాబాద్‌లో యువతులపై దాడి ఘటనపై కేఏ పాల్ ఆగ్రహం

మూడు నెలల తర్వాత రేవంత్ సీఎంగా ఉండరంటూ వ్యాఖ్యలు

బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పొత్తుకు సిద్ధమని వెల్లడి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో క్రైస్తవులు, దళితులు, చర్చిలపై దాడులు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇటీవల హైదరాబాద్ నగరంలో ఇద్దరు యువతులపై జరిగిన దాడి ఘటనను ప్రస్తావిస్తూ ఆయన పోలీసుల పనితీరును ప్రశ్నించారు. ఈ ఘటన జరిగి 2 నెలలు గడుస్తున్నా పోలీసులు నిందితులపై సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన నిలదీశారు. యువతులపై దాడి చేసిన వారు రెండు రోజుల్లో బెయిల్ పై బయటకు వచ్చారని ఆవేదన వ్యాక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని ఆరోపిస్తూ,

ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై

సుప్రీంకోర్టు కీలక స్పష్టత..

ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక స్పష్టత ఇచ్చింది. ఈ కేసులో ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం వెలువరించిన భిన్న తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేకంగా విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది.



న్యూఢిల్లీ, నవంబర్ 20: ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక స్పష్టత ఇచ్చింది. ఈ కేసులో ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం వెలువరించిన భిన్న తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేకంగా విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ వ్యవహారంలోని అన్ని అంశాలను ఇప్పటికే ఏర్పాటు చేసిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనమే పరిశీలిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి, జస్టిస్ వి.మోహన ధర్మాసనం స్పష్టతనిచ్చింది. రీకాల్ పిటిషన్‌తో పాటు రిఫరెన్స్ ఉత్తర్వులపై అభ్యంతరాలనూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనమే పరిశీలిస్తుందని తెలిపింది.కాగా, ఈ కేసులో సెప్టెంబర్ 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం భిన్నాభిప్రాయాలతో తీర్పు వెలువరించింది. దీనిని రీకాల్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను అదే ధర్మాసనం ముందు విచారించాలని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోరారు. అయితే, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ వచ్చే వారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో రీకాల్ పిటిషన్‌ను ప్రస్తుత ధర్మాసనమే విచారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్.. సంబంధిత న్యాయమూర్తి పదవీ విరమణ చేసినప్పటికీ, ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రీకాల్ దరఖాస్తును విచారించేందుకు అధికారం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. 2023లో ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసే కేంద్ర కేబినెట్ మంత్రి సభ్యులుగా ఉండే ఎంపిక కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకానికి సిఫార్సులు చేస్తుంది. గతంలో ఈ ఎంపిక ప్రక్రియలో ప్రధాన న్యాయమూర్తికీ స్థానం ఉండగా.. కొత్త చట్టంలో ఆయనను కమిటీ నుంచి మినహాయించారు. ఈ మార్పు రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తుది విచారణ చేపట్టనుంది. ఈ క్రమంలో రీకాల్ పిటిషన్, రిఫరెన్స్ ఉత్తర్వులపై అభ్యంతరాలూ అదే ధర్మాసనం పరిశీలించనుండటంతో ఎన్నికల కమిషనర్ల నియామక విధానానికి సంబంధించిన చట్టపరమైన అంశాలపై తదుపరి విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది.



పడిపోతున్న పత్తి ధర

ప్రారంభంలో మురిపించిన పత్తి ధర పంట రోజురోజుకు తగ్గిపోతున్నది. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్‌కు 9,250 చొప్పున పలికిన ధర ప్రస్తుతం మద్దతు ధరకు దగ్గరగా వచ్చింది.

ప్రారంభంలో మురిపించిన పత్తి ధర పంట రోజురోజుకు తగ్గిపోతున్నది. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్‌కు 9,250 చొప్పున పలికిన ధర ప్రస్తుతం మద్దతు ధరకు దగ్గరగా వచ్చింది. రోజుకు 100 నుంచి 200 రూపాయల చొప్పున ధర తగ్గిస్తూ వ్యాపారులు కొను గోలు చేస్తుంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అ?ధికారికంగా కొనుగోలు కేంద్రాలను తెరవ కుండా దోబూచులాడుతోంది. జిల్లాలో పత్తి ఏరడం ముమ్మరం కావడంతో రైతులు మార్కెట్‌కు తమ దిగుబడిని వెంటవెంటనే తీసుకొని వస్తున్నారు.

ప్రారంభంలో మద్దతు ధరకు మించి..

ప్రారంభంలో పత్తికి మద్దతు ధర కంటే అధిక ధర రావడంతో రైతులు పంట దిగుబడి తగ్గినా నష్టాల పాలు కాకుండా గట్టెక్కువచ్చని సంతోషించారు. దిగు బడి తగ్గడంతో వ్యాపారులు కొంత ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేస్తారని ఆశించారు. ప్రారంభంలో రైతులు ఆశించిన విధంగానే ధర ఉన్నా రోజురోజుకు అది తగ్గిపోతుండడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 45,836 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సాధారణంగా జిల్లాలో ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, చివరి రెండు తడులకు నీరు ఆశించిన విధంగా అందక పోవ డంతో దిగుబడి సగానికి పడిపోయింది. ఇప్పుడు ఎకరా కు ఏడు క్వింటాళ్ళ చొప్పున దిగుబడి వస్తే అదే గొప్ప అని భావిస్తున్నారు. ఆ లెక్కన జిల్లాలో ఈసారి 3.2 లక్షల క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అంచనా వేస్తు న్నారు. మార్కెట్‌లో దిగుబడి తగ్గినపుడు ధర పెరగ డం సాధారణంగా జరిగేదే. అయితే ఇప్పుడు కథ రివర్స్ అయింది.

PRGI No. : TGTEL/26/A1259
హమారా చార్మినార్
వార్త పత్రిక తెలుగు దినపత్రిక
HAMARAA CHARMINAR VARTAPATRIKA TELUGU DAILY

రాష్ట్రాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెట్టొద్దు: మంత్రులను ఉద్దేశించి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వం, మంత్రుల పనితీరుపై మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలనలో పారదర్శకత ఉండాలని, రాష్ట్రాన్ని పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టవద్దని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికి దాదాపు రూ. 10,000 కోట్ల వరకు నిధులు కేటాయిస్తూ, తీవ్ర వెనుకబడిన మునుగోడును విస్మరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. మునుగోడులో రోడ్లు, సాగునీటి పనులు, చౌటుప్పల్‌లో 100 పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులు నిధుల కొరతతో ఆలస్యమవుతున్నాయని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించిన రాజ్‌గోపాల్ రెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ మంత్రులైనా నిజాయతీగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని దొంగలకు, పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టకండి. నిజాయతీగా, అవినీతి లేకుండా పాలన చేస్తున్నారా లేదా అనేది ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలి అని మంత్రులకు హితవు పలికారు. సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా ప్రభుత్వంపై వరుసగా ఈ తరహా వ్యాఖ్యలు చేస్తుండటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

పడిపోతున్న పత్తి ధర

ప్రారంభంలో మురిపించిన పత్తి ధర పంట రోజురోజుకు తగ్గిపోతున్నది. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్‌కు 9,250 చొప్పున పలికిన ధర ప్రస్తుతం మద్దతు ధరకు దగ్గరగా వచ్చింది.ప్రారంభంలో మురిపించిన పత్తి ధర పంట రోజురోజుకు తగ్గిపోతున్నది. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్‌కు 9,250 చొప్పున పలికిన ధర ప్రస్తుతం మద్దతు ధరకు దగ్గరగా వచ్చింది. రోజుకు 100 నుంచి 200 రూపాయల చొప్పున ధర తగ్గిస్తూ వ్యాపారులు కొనుగోలు చేస్తుంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అ?ధికారికంగా కొనుగోలు కేంద్రాలను తెరవకుండా దోబూచులాడుతోంది. జిల్లాలో పత్తి ఏరడం ముమ్మరం కావడంతో రైతులు మార్కెట్‌కు తమ దిగుబడిని వెంటవెంటనే తీసుకొని వస్తున్నారు.

ప్రారంభంలో మద్దతు ధరకు మించి.. ప్రారంభంలో పత్తికి మద్దతు ధర కంటే అధిక ధర రావడంతో రైతులు పంట దిగుబడి తగ్గినా నష్టాల పాలు కాకుండా గట్టెక్కవచ్చని సంతోషించారు. దిగు బడి తగ్గడంతో వ్యాపారులు కొంత ఎక్కువ ధర చెల్లిం చి కొనుగోలు చేస్తారని ఆశించారు. ప్రారంభంలో రైతు లు ఆశించిన విధంగానే ధర ఉన్నా రోజురోజుకు అది తగ్గిపోతుండడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 45,836 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సాధారణంగా జిల్లాలో ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, చివరి రెండు తడులకు నీరు ఆశించిన విధంగా అందక పోవ డంతో దిగుబడి సగానికి పడిపోయింది. ఇప్పుడు ఎకరా కు ఏడు క్వింటాళ్ళ చొప్పున దిగుబడి వస్తే అదే గొప్ప అని భావిస్తున్నారు. ఆ లెక్కన జిల్లాలో ఈసారి 3.2 లక్షల క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అంచనా వేస్తు న్నారు. మార్కెట్‌లో దిగుబడి తగ్గినపుడు ధర పెరగ డం సాధారణంగా జరిగేదే. అయితే ఇప్పుడు కథ రివర్స్ అయింది. దిగుబడి తగ్గింది. దానితోపాటే వ్యాపారుల మాయాజాలం కారణంగా ధర కూడా తగ్గుతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఆసక్తి చూపని సీసీఐప్రతిసారి మంత్రులతోనో, స్థానిక ఎమ్మెల్యేలతోనో ఈ కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టే వారు. ఈసారి అధికారికంగా వాటిని ప్రారంభిం చకుండా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ ఓపెన్ చేసినట్లు చెబుతున్నారు. ప్రత్యక్షంగా సీసీఐ కొనుగోలు కేంద్రాల కు వచ్చి పత్తి కొనుగోలు చేయని కారణంగా ముందు గా 9,250 రూపాయలకు క్వింటాల్ చొప్పున కొనుగోలు చేసిన వ్యాపారులు గురువారం జమ్మికుంట మార్కెట్ లో క్వింటాల్‌కు 8,860, గోపాల్‌రావుపేట మార్కెట్‌లో 8,800, కరీంనగర్, చొప్పదండి మార్కెట్లలో 8,700 రూపాయలకు కొనుగోలు చేశారు.ఖేీ.యిజూస్త్రబుధవారం జమ్మి కుంటలో 9,040, కరీంనగర్‌లో 8901, గోపాల్‌రావు పేటలో 8,850, చొప్పదండిలో 8,600 రూపాయలకు కొనుగోలు చేశారు. ప్రతీరోజు 100 నుంచి 200 రూపా యల చొప్పున తగ్గిస్తూ వస్తూ ధరను మద్దతుధర స్థాయికి తీసుకువచ్చారు. సీసీఐ అధికారికంగా కొను గోలు కేంద్రాలకు వచ్చి కొనుగోళ్లు ప్రారంభించకపోతే మద్దతు ధర కంటే తక్కువకే రైతులు అమ్ముకోవలసిన పరిస్థితి ఉత్పన్నమవుతుంది. గతంలోనూ సీసీఐ తేమ శాతం ఎక్కువగా ఉందని పత్తిని కొనుగోలు చేయకుండా రిజెక్టు చేసిన సందర్భాల్లో విధిలేని పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయిం చుకున్నారు.

ప్రస్తుతం అలాంటి పరిస్థితులు రానున్నాయేమోనని ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ హెచ్చరికలతో వర్షం కురుస్తుం దేమోనన్న భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ మాత్రం ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధరకు మించి కొనుగోలు చేపడుతుండడంతో పత్తి విక్రయించేందుకు సీసీఐ కేంద్రాలకు రావడం లేదని అంటోంది. తాము కొనుగోలు కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ఓపెన్ చేసి పెట్టామని, రైతులు స్లాట్ బుక్ చేసుకుంటే కొనుగోలుచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. వ్యాపారులు, సీసీఐ అధికారుల సత్సంబంధాల నేపథ్యంలోనే ఈ రకమైన వ్యవహారం జరుగుతోందని రైతులు అంటున్నారు.

రేవంత్ రెడ్డి పాలనలో క్రైస్తవులు, దళితులపై దాడులు పెరిగాయి: కేఏ పాల్

హైదరాబాద్‌లో యువతులపై దాడి ఘటనపై కేఏ పాల్ ఆగ్రహం మూడు నెలల తర్వాత రేవంత్ సీఎంగా ఉండరంటూ వ్యాఖ్యలు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పొత్తుకు సిద్ధమని వెల్లడితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో క్రైస్తవులు, దళితులు, చర్చిలపై దాడులు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇటీవల హైదరాబాద్ నగరంలో ఇద్దరు యువతులపై జరిగిన దాడి ఘటనను ప్రస్తావిస్తూ ఆయన పోలీసుల పనితీరును ప్రశ్నించారు. ఈ ఘటన జరిగి 2 నెలలు గడుస్తున్నా పోలీసులు నిందితులపై సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన నిలదీశారు. యువతులపై దాడి చేసిన వారు రెండు రోజుల్లో బెయిల్ పై బయటకు వచ్చారని ఆవేదన వ్యాక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని ఆరోపిస్తూ, ఎవరినీ వదిలిపెట్టేది లేదని, తాట తీస్తానంటూ హెచ్చరించారు. మరోసారి దళితులు, యువతులపై దాడులు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.ఇదే సమయంలో రాష్ట్ర రాజకీయాలపై కేఏ పాల్ పలు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి మరో 3 నెలల తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగబోరని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ రాజకీయ కార్యాచరణలో భాగంగా తాము పొత్తులకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే బీజేపీ, బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ పార్టీలతోనూ పొత్తు పెట్టుకోవడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా నవంబర్ 20 హమారా చార్మినార్ వార్తాపత్రిక

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించి ఇప్పటివరకు అందిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని, భీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామిని వివరాలను తెలియపరిచి స్వయంగా అందించాలని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తులు స్వీకరించి, ఆన్ లైన్ పోర్టల్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జైపూర్ గ్రామంలో ఇప్పటి వరకు 28 దరఖాస్తులు అందాయని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఎస్.సి. వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు 66 దరఖాస్తులు అందాయని, పథకానికి సంబంధించిన దరఖాస్తులను పూర్తి వివరాలతో జాగ్రత్తగా నమోదు చేయాలని, నామినీ వివరాలను లబ్ధిదారుల ఇష్టపూర్వక సమ్మతితోనే నమోదు చేయాలని సూచించారు. నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల జిల్లా నవంబర్ 20, హమారా చార్మినార్ వార్తాపత్రిక

ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ప్రజలందరికీ ఓటు హక్కు, విలువ తెలిసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రోరల్ లిటరసి క్లబ్ పోటీల ముగింపు కార్యక్రమానికి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ ఓటర్లలో ఎన్నికలపై అవగాహన పెంపొందించి, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల ప్రకారం ఈ పోటీలు సంస్థ స్థాయి, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో 3 దశలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వ్యాసరచన పోటీలు స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాముఖ్యత అంశాలపై, క్విజ్ పోటీలు ఓటరు జాబితా తయారీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై నిర్వహించడం జరిగిందని తెలిపారు. 3 దశలలో పోటీలు నిర్వహించి ప్రతి పోటీలో జిల్లా స్థాయి ఉత్తమ 10 మంది విజేతలను ఎంపిక చేయడం జరిగిందని, విజేతలకు ధ్రువీకరణ పత్రాలు, మెరిట్ సర్టిఫికెట్లు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ కో-ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దర్గా పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి: ఎస్‌బీ గుల్షన్

హమర చార్మినార్ వార్తాపత్రిక 2 నవంబర్ కొడంగల్ వికారాబాద్ జిల్లా (సి శేఖర్)కొడంగల్: దర్గా ప్రాంతంలో అధికారులు సర్వే చేయడం అభ్యంతరం కాదని, అయితే ముస్లిం మైనారిటీలు ప్రార్థనలు చేసేందుకు అక్కడికి వెళ్తే అడ్డుకోవడం ఏమిటని ఎంఐఎం కొడంగల్ తాలూకా అధ్యక్షుడు ఎస్‌బీ గుల్షన్ ప్రశ్నించారు. అభివృద్ధి పనుల పేరుతో దర్గా తొలగించి ఏడాది గడుస్తున్నా పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దర్గా పునర్నిర్మాణానికి హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. గురువారం అధికారులు దర్గా ప్రాంతం లో సర్వే చేసేందుకు అభ్యంతరం లేదు కానీ, తాము శుక్రవారం ప్రార్థనలు చేసేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. మతస్థలంలో ప్రార్థనలు చేసుకునే హక్కును అడ్డుకోవద్దని, సీఎం హామీ మేరకు దర్గా పునర్నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్తాజ్ హుసేన్, షేక్ ఆబీద్, ఎండీ.అజహర్, ఎండీ. రఫీక్, సయ్యద్ అహ్మద్, ఎండీ.ఖాదీర్, ఎండీ.మూర్తజ, ఎండీ.అమిర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అమన్ ఖాజీ, ఎండీ.షనవాజ్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.



సర్వేనెంబర్ 111/5/1, ఎకరం 1.03 జి టి ఎస్ భూమి ఆక్రమణకు గురికాకుండా రక్షణ కల్పించాలి

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఐక్య వేదిక డిమాండ్

కొత్తగూడెం జిల్లా నవంబర్ 20,హమారా చార్మినార్ వార్తాపత్రిక

భద్రాచలం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 111/5/1లో గల 1ఎకరాలు/03 గంటల రి విస్తీర్ణం కలిగిన విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా తక్షణమే కాపాడి, రక్షణ కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక భద్రాచలం తహశీల్దార్ కి ఐక్య వేదిక తరుపున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు సామాజిక ఉద్యమకారులు అలవాల రాజా మాదిగ మాట్లాడుతూ.. భద్రాచల పట్టణంలో శాంతినగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమిని పేద ప్రజల సంక్షేమానికి, భవిష్యత్ ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ఈ సర్వే నెంబర్ 111/5/1 గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు అక్రమార్కులు సర్వేనెంబర్ బోర్డు తొలగించి, చెరువును పూడ్చి, ముళ్ళ పొదలను తొలగించి, పట్టితో పూడ్చి చదును చేస్తూ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తహశీల్దార్ తక్షణమే స్పందించి సదరు భూమికి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని, చుట్టూ కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేసి 'ప్రభుత్వ భూమి' అని తెలిపే హెచ్చరిక బోర్డులను పెట్టాలని కోరారు. ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఇల్లు ఇంటి స్థలం లేని పేద ప్రజల తరపున పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు.



PRGI No. : TGTEL/26/A1259
హమారా చార్మినార్
వార్త పత్రిక తెలుగు దినపత్రిక
HAMARAA CHARMINAR VARTAPATRIKA TELUGU DAILY

హరీష్ రావు పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సీఎం స్థాయికి తగదు: ఎమ్మెల్సీ డా. వి. యాదవ రెడ్డి

హమారా చార్మినార్ సిద్దిపేట జిల్లా నవంబర్ 20



సిద్దిపేటలో నిన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావుపై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను ఎమ్మెల్సీ డా. వి. యాదవ రెడ్డి తీవ్రంగా ఖండించారు.రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు, విమర్శలు సహజమేనని, అయితే రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం అత్యంత అభ్యంతరకరమని డా. యాదవ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడాలి తప్ప వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.హరీష్ రావు రాజకీయాలను విమర్శించాలంటే ఆయన చేసిన పనులు, విధానాలు, ప్రజా జీవితాన్ని మాత్రమే విమర్శించాలని, వ్యక్తిగత విమర్శలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని డా. యాదవ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.“ఎన్నికల్లో గెలవడానికి 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం కూడా నెరవేర్చలేకపోయారు. ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలను అర్థం చేసుకుని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి” అని డా. యాదవ రెడ్డి డిమాండ్ చేశారు.“గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల గురించి విమర్శలు చేయడం కాదు.. వాటి ద్వారా రైతులకు అందాల్సిన నీటిని అందించడంపై దృష్టి పెట్టాలి. రిజర్వాయర్లలో నీటిని నింపకుండా, గత ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేసి, క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులను తీసుకురావడం ఏమిటని” డా. యాదవ రెడ్డి ప్రశ్నించారు.“గత ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా పథకంలో కుటుంబంలో భూమి ఉన్న అర్హులైన రైతులకు ప్రయోజనం కల్పించగా, ఇప్పుడు దాని విధానాన్ని మార్చి కుటుంబంలో ఒక్కరికే వర్తించేలా చేయడం ద్వారా రైతులకు అన్యాయం చేస్తున్నారు. రైతుల సంక్షేమం పేరుతో పథకాల స్వరూపాన్ని మార్చి వారి ప్రయోజనాలను దెబ్బతీయడం సరికాదు” అని అన్నారు.ఇక ప్రభుత్వ పథకాలకు ఇందిరమ్మ పేరు పెట్టడం మాత్రమే అభివృద్ధి కాదని, తెలంగాణ కోసం పోరాడిన అమరులు, ఉద్యమకారులు, ప్రజా నాయకులు ఎందరో ఉన్నారని డా. యాదవ రెడ్డి అన్నారు. “ఢిల్లీ పెద్దల మెప్పు కోసం, ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకోవడం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టవద్దు” అని ఘాటుగా వ్యాఖ్యానించారు.“రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మీరు ఉన్నప్పటికీ, పాలనలో పెత్తనం, వసూళ్లు ఇతరుల చేతుల్లో ఉన్నాయనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. వాటిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి” అని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరిస్తారని ప్రజలు ఆశించినప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్నా, ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా మీ భాషలో, విమర్శల తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని డా. యాదవ రెడ్డి అన్నారు.

“ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న ఏ నాయకుడూ ఉపయోగించని భాషను ఉపయోగించడం తెలంగాణ రాజకీయ సంస్కృతికి మంచిది కాదు. పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపైనే ఉంది” అని ఆయన అన్నారు.రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇదే విధంగా పాలన కొనసాగిస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మరింత పెరుగుతుందని డా. యాదవ రెడ్డి హెచ్చరించారు. ప్రజల తీర్పును తక్కువగా అంచనా వేయవద్దని, ప్రజలు తిరస్కరించే పరిస్థితులు వస్తే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.సిద్దిపేట అభివృద్ధిలో హరీష్ రావు గారి పాత్రను, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని ఎవరూ చెరపలేరని డా. యాదవ రెడ్డి అన్నారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయ ప్రత్యర్థిని బలహీనపరచాలని ప్రయత్నించడం ఫలించదని స్పష్టం చేశారు.“రాజకీయ పోరాటం రాజకీయాల వరకే ఉండాలి. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం తెలంగాణ రాజకీయ సంస్కృతి కాదు. ముఖ్యమంత్రి హోదాను, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ హరీష్ రావు పై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి” అని డా. వి. యాదవ రెడ్డి డిమాండ్ చేశారు

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం

భద్రాచలంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

రేషన్ కార్డు తప్పనిసరి.. అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ విద్యా చందన

నవంబర్ 20, హమారా చార్మినార్ వార్తాపత్రిక

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించి, ఆపద సమయంలో ఆర్థిక భరోసా అందించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ పథకంలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామ పంచాయతీలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి అనూషతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం సిద్దిపేటలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో రిజిస్ట్రేషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సంపాదనపరుడికి అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు



గురికాకుండా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, అర్హులైన ప్రతికుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ, ప్రస్తుతం రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో రేషన్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డు నంబర్ ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తారని, బీమా పొందే వ్యక్తి పేరు, నామినీల వివరాలు, వారికి కేటాయించాల్సిన బీమా వాటాల శాతాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారని వివరించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, అర్హులైన ప్రతి కుటుంబం తమ రేషన్ కార్డులతో సమీపంలోని రిజిస్ట్రేషన్ కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పంచాయతీ ఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవికుమార్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

లాడ్జిలో గది కావాలని అడిగినందుకు దాడికి పాల్పడి, వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరు నిందితుల అరెస్ట్

-రిమాండ్‌కు తరలింపు

నవంబర్ 20, హమారా చార్మినార్ వార్తాపత్రిక



భద్రాచలం పట్టణంలో లాడ్జిలో గది కావాలని అడిగిన వ్యక్తులపై దాడికి పాల్పడి, తెల్లం శరత్ బాబు మృతికి కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా 16.11.2026వ తేదీన మృతుడు తెల్లం శరత్ బాబు వద్దకు అతని స్నేహితులు మరియు బంధువులైన కుర్సం నాగప్రశాంత్, కీసర కార్తీక్‌లు కలిసేందుకు భద్రాచలం వచ్చారు. వారు రాత్రి బస చేసేందుకు గది కోసం వెతుకుతూ, అదే రోజు రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో భద్రాచలం రామాలయం సమీపంలోని సత్యసాయి లాడ్జికి వెళ్లి గది కావాలని అడిగా.ఈ క్రమంలో లాడ్జి యజమాని ద్వార మణికంఠ మరియు లాడ్జి బాయ్ బర్ల వినయ్‌లు గది కేటాయింపు విషయంలో సదరు ముగ్గురు వ్యక్తులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తెల్లం శరత్ బాబు తీవ్రంగా గాయపడి, రోడ్డుపై స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుడి తండ్రి తెల్లం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులైన ద్వార మణికంఠ మరియు బర్ల వినయ్‌లను 20.11.2026వ తేదీన భద్రాచలం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రాచలం పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటాము

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు.. సమయపాలన తప్పనిసరి: డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

కాసిపేట, నవంబర్ 20: హమారా చార్మినార్ వార్తాపత్రిక

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. శుక్రవారం కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది హాజరు, వైద్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమం, టీకాల నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులకు సకాలంలో హాజరై తప్పనిసరిగా హాజరు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగుల రోజువారీ హాజరు వివరాలను జిల్లా కలెక్టర్, సంబంధిత కమిషనర్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందుగానే పిల్లల వివరాలను సిద్ధం చేసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు ఆయా ఉపకేంద్రాల్లో టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు.

గర్భిణులందరినీ వందశాతం నమోదు చేసి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందేలా చూడటంతో పాటు మాతా శిశు సంరక్షణ పోర్టల్‌లో వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు టీకాలు వేయించి వివరాలు నమోదు చేయాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించేందుకు గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు.జాతీయ కుష్ఠు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలని, ముఖ్యంగా పిల్లల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తే పిల్లల వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించడంతో పాటు వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దివ్య, డాక్టర్ రేవంత్, డాక్టర్ అనిల్, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకం మంచి స్నేహితుడి వంటిది

- జిల్లా కలెక్టర్ కె.హరిత

నవంబర్ 20, హమారా చార్మినార్ వార్తాపత్రిక

పుస్తకం మన వెంట ఉంటే మంచి స్నేహితుడు తోడుగా ఉన్నట్లేనని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా పరిజ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నిలుస్తున్నాయని, విద్యార్థులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా విజ్ఞానాన్ని పంచే స్ఫూర్తి కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వం ఎంతోమంది ప్రముఖ నాయకులు, మేధావులు వివిధ అంశాలపై గ్రంథాలయాలలో సమావేశమై చర్చలు జరిపేవారని, పుస్తకాలలో జీవితానికి సంబంధించిన ఎన్నో సత్యాలు, అనుభవాలు, విలువైన సందేశాలు దాగి ఉంటాయని, నిరంతర పఠనం ద్వారా అపారమైన విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షలకు సంబంధించిన అధ్యయన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో నిరంతరం అధ్యయనం చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, నాయకులు అరిగెల నాగేశ్వరరావు, విశ్వప్రసాద్ రావు, కౌన్సిలర్లుబాలేష్ గౌడ్, జావిద్, భాగ్యలక్ష్మి శారద జ్యోతి గ్రంథాలయ కార్యదర్శి సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



PRGI No. : TGTEL/26/A1259
హమారా చార్మినార్
వార్త పత్రిక తెలుగు దినపత్రిక
HAMARAA CHARMINAR VARTAPATRIKA TELUGU DAILY

జైపూర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

ప్రతి ఒక్కరూ పేర్లు నమోదు చేసుకోవాలి: ఎంపీడీవో శ్రీపతి బాపురావుతహశీల్దార్ వనజా రెడ్డి,

హమారా చార్మినార్ వార్తాపత్రిక జైపూర్ మండల

జైపూర్, నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం జైపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కూన భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీపతి బాపురావు, తహశీల్దార్ వనజా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపురావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకానికి 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి, రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేయించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఇటువంటి సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వనజా రెడ్డి, సర్పంచ్ కూన భాస్కర్, ఉపసర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు అంబల్ల సంపత్ రెడ్డి, అంబల్ల రవి, మంతెన లక్ష్మణ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ ఆంజనేయ సహిత ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి జిల్లా మారా చార్మినార్ ప్రతినిధినవంబర్ 20 (శ్రీనివాస్ నాయక్)

సంగారెడ్డి పట్టణ శివారులోని గేట్‌వే మ్యానర్స్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన నవగ్రహ ఆంజనేయ సహిత ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇలాంటి పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం మరింత పెంపొందాలని పేర్కొన్నారు.

అనంతరం పాత కంది గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కంకూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం


- మురుగునీటి ఇంకుడు గుంతలు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

హమారా చార్మినార్ వార్తాపత్రిక జైపూర్ మండల

కంకూర్, నవంబర్ 20: మంచిర్యాల జిల్లా కంకూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కొయ్యడ సాగరిక వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో మురుగునీటి కాలువల చివరి భాగంలో ఇంకుడు గుంతల నిర్మాణం, సామూహిక పారిశుద్ధ్య మరుగుదొడ్ల సముదాయం నిర్మాణ పనులకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొయ్యడ సాగరిక వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, మురుగునీటి సమస్యలను నివారించడం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి



పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.మురుగునీటి నిర్వహణ సక్రమంగా జరిగేలా ఇంకుడు గుంతలు ఉపయోగపడతాయని, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణంతో ప్రజలకు పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వైశాఖ పూర్ణచందర్, ఏపీవో బాలయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఈసీ రాజమౌళి, సాంకేతిక సహాయకురాలు శిరీష, మేట్ చందు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



12వ వార్డులో ఇందిరమ్మ భీమా పథకాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు

సంగారెడ్డి జిల్లా హమారా చార్మినార్ ప్రతినిధి నవంబర్ 20 (శ్రీనివాస్ నాయక్)

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “ప్రతి కుటుంబానికి ఒక భరోసా -- ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం” నమోదు ప్రక్రియను వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వార్డు ప్రజలకు ఇందిరమ్మ భీమా పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు, అర్హతలు, ప్రయోజనాల గురించి వివరించారు. లబ్ధిదారులకు పథకంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. రేషన్ కార్డులో పేర్లు కలిగి ఉండి, 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి కుటుంబ సభ్యుడు ఈ పథకానికి అర్హులని తెలిపారు.మున్సిపల్ కార్యాలయానికి చెందిన 12వ వార్డు అధికారులు శ్రీకాంత్, సందీప్, సాయి ఆధ్వర్యంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆధారంగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ నమోదు కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందని కౌన్సిలర్ పులిమామిడి మమత తెలిపారు.కావున 12వ వార్డులోని అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి 12:00 గంటల వరకు 12వ వార్డులోని పిఎంఆర్ గణేష్ మండపం వద్దకు విచ్చేసి అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పులిమామిడి మమత వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చేయూత పెన్షన్లు పొందిన వారందరికి నగదు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అదేవిధంగా ద్వాక్రా మహిళలలందరికి ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం ప్రారంభించబడుతుందని పులిమామిడి మమత ఈ సభాముఖంగా 12వ వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్వాక్రా మహిళలు, ఆర్‌పి శారద, ఎస్-ఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు (ఓ బి)మాలె అనిత మరియు వార్డు ప్రజలు నీలి మల్లమ్మ, నాయికోటి కావేరి, రుమాండ్ల నర్సింలు, వర్కల లక్ష్మి, నీలి శ్రీనివాస్, అవంతిక, మంజు, శైలజ, లక్ష్మణ్ తదితరులతో పాటు మహిళలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







వైద్య ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

మందమర్రి, నవంబర్ 20:

ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. శుక్రవారం మందమర్రి లో దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన పాటించాలని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా హాజరు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రోజువారీ హాజరు వివరాలను జిల్లా కలెక్టర్, సంబంధిత కమిషనర్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఆరోగ్య కార్యకర్తలతో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, బాధితుల వివరాల నమోదు, అవసరమైన మందుల పంపిణీ, చికిత్స తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు, మందులు అందించాలని సూచించారు.ఈ-సంజీవని కార్యక్రమంలో భాగంగా రోగుల నమోదు, వైద్య సేవలు, మందుల వివరాలు,



మందుల నిల్వలకు సంబంధించిన సమాచారాన్ని వందశాతం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి వారం వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ నిర్వహించే సమీక్ష సమావేశానికి ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జాహ్నవి, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత.... మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్

హమారా చార్మినార్ వార్తాపత్రిక 20 నవంబర్ కొడంగల్ వికారాబాద్ జిల్లా (సి శేఖర్)

ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అంటే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని మరొక్కసారి నిరూపిస్తూ ఈరోజు నూతనంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభించడం జరిగింది.అందులో భాగంగా కొడంగల్ మున్సిపల్ పట్టణంలోని ఎనిమిదో వార్డులో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎనుముల తిరుపతి రెడ్డి సహకారంతో మునిసిపల్ చైర్మన్ శ్రీ నందరం ప్రశాంత్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ చేతుల మీదుగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ .కోఆప్షన్ మెంబర్ రమేష్ బాబు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.



Edited, Published and owned by MOHAMMAD FEROZ , Published at : H NO 11-74,MADARAM TOWNSHIP MANCHIERIAL (Dist)TELANGANA .Printed at NALIVELI EXPRESS, H NO 1-1-A 9 T-10,MAIN ROAD,PATTIKONDA ,KURNOOL (Dist),Andhra Pradesh. PRGI Registration No : TGTEL/26/A1259 Editor : MOHAMMAD FEROZ Email: MOHAMMADFEROZ753@GMAIL,COM,CELL 9441617622

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు

జగదేవపూర్.. హమారా చార్మినార్ సిద్దిపేట జిల్లా నవంబర్ 20

జగదేవ పూర్ మండలంలోశుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జగదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఖాజా మొయినుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ విద్య వికాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ గణేష్ , ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.సోమవారం నుండి షెడ్యూల్ ప్రకారం కేటాయించిన గ్రామపంచాయతీలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో తెలపడం జరిగింది.




వివిధ వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్చెరు మార్కెట్ దర్గాలో నిర్వహించిన పవిత్ర గ్యార్వి వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

సంగారెడ్డి జిల్లా హమారా చార్మినార్ ప్రతినిధి నవంబర్ 20(శ్రీనివాస్ నాయక్)

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మార్కెట్ యార్డులో ఉన్న మార్కెట్ దర్గాలో జాంగీర్ పంతులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర గ్యార్వి కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేవలం భక్తికి మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండటమే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు.అలాగే పటాన్చెరువు ఎస్ వి ఆర్ గార్డెన్స్ లో నర్సింగ్ మరియు శిరీష వివాహ వేడుకకు హాజరైన మాద్రి పృథ్వీరాజ్ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.పటాన్చెరు ప్రాంతం ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా ఐక్యతకు, మత సామరస్యానికి నిలయంగా ఉండాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మత పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటినుంచే సన్నద్ధం చేయాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

హమారాచార్మినార్ వార్తాపత్రిక 20 నవంబర్ నిర్మల్ ప్రతినిధి షేక్ ముజాహిద్.

పదవతరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించాంనిర్మల్ పట్టణం సోమవార్ పేట్ లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పదవతరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పాఠాలన్నీ ఎప్పటికప్పుడు చదువుకొని ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. సబ్జెక్టుల్లో ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటూ ఉండాలన్నారు.
బోర్డుపై విద్యార్థులచే గణితానికి సంబంధించి లెక్కలను చేయించారు. లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి వారికి పెన్నులను బహుకరించారు. చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల కార్యాలయంలో అన్ని రకాల రిజిస్టర్లను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు ఆన్ లైన్ లో పరిశీలించారు. పాఠశాలలో క్రమం తప్పకుండా పూర్తిస్థాయి హాజరు ఉండాలన్నారు. ఆధార్ కార్డు లేని విద్యార్థులను గుర్తించి, కార్డులు ఇప్పించేలా, అవసరమైన వారి వివరాలు అప్డేట్ చేసేలా చొరవ చూపాలన్నారు. యూడైస్ వివరాలు పరిశీలించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంఈవో పద్మ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బ్రిటిష్ వారిని గడగడలాడించిన మైసూర్ పులి టిప్పు సుల్తాన్

రాజకీయ లబ్ధి కోసం ఓట్ల కోసం ఒక మహాయోధుడి మీద ప్రతిష్టను హాని కలిగించే విధంగా వారి చరిత్రను చెబుతున్నారు. షేక్ ముజాహిద్
టిప్పు సుల్తాన్ గాని చత్రపతి శివాజీ మహారాజ్ గాని అన్ని మతాలకు సమానంగా చూసేవారు
టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్

. హమారా చార్మినార్ వార్త పత్రిక 20నవంబర్ నిర్మల్ ప్రతినిధి షేక్ ముజాహిద్.

దేశ స్వాతంత్రం కోసం మొట్టమొదటిగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన మొట్టమొదటి నాయకుడు మైసూర్ టిపూ సుల్తాన్ పరిపాలన కాకుండా భారతదేశానికి మొట్టమొదటి రాకెట్ ను ఆవిష్కరించిన మహానుభావుడు కానీ కొన్ని రాజకీయ పార్టీలు తమ యొక్క చరిత్రను తారుమారుగా చేసి వేరేథిరంగా ఈనాటి యువకులకు వివరిస్తున్నారు కానీ ఇది నిజం కాదు పరిపాలించడానికి అప్పటి రాజా మహారాజులు తమ దేశ రాజ్య విస్తరణ కోసం యుద్ధాలు చేశారు అదేవిధంగా టిప్పు సుల్తాన్ కూడా దేశ రక్షణ విస్తరణ కోసం ఎన్నో యుద్ధాలు చేసి ముందుకు సాగారు కానీ కొందరు రాజకీయ లబ్ధి కోసం ఈరోజు హిందువులకు వ్యతిరేకమని పుకార్లు సృష్టించి తమ యొక్క ప్రతిష్టను హాని కలిగే విధంగా వివరిస్తున్నారని షేక్ ముజాహిద్ తెలిపారు. మాకు శివాజీ అంటే ఎంత గౌరవమో టిప్పు సుల్తాన్ కూడా అంతా గౌరవం అని తెలిపారు. శివాజీ భవాని దేవి భక్తుడు శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కూడా కట్టించారు. శివాజీ సైన్యంలో మూడోవంతులు ముస్లింలు ఎందరో ఉన్నత పదవులు నిర్వహించారు. అందులో హైదర్ అలీ ఆయుధాల విభాగానికి ఇబ్రహీం ఖాన్ నావి దళానికి, సిద్ధి ఇబ్రహీం మందు గుండు విభాగానికి అధ్యక్షులు వహించారు. అదేవిధంగా టిప్పు సుల్తాన్ శ్రీరంగపట్నంలోని రంగనాథ స్వామి ఆలయం శృంగేరి శారద పీఠంతోపాటు అనేక హిందూ దేవాలయాలకు మఠాలకు టిప్పు సుల్తాన్ భూములు కానుకలుగా నిధులు ఇచ్చారు, రెవిన్యూ సైనిక పరిపాలన విభాగాల్లో హిందూ అధికారులను నియమించారు, ఇతర మతాల పట్ల ఫ్రెంచ్ వారి కోరిక మేరకు మైసూర్ లో చర్చ్ నిర్మాణానికి సహకరించారు అని షేక్ ముజాహిద్







తెలిపారు.సహజంగా తమ రాజ్య పరిపాలన కోసం విస్తరణ కోసం టిపూ సుల్తాన్ గారు ఎన్నో యుద్ధాలు చేశారు ఈరోజు మన భారత దేశపు నాయకులు మన యువకులకు టిపూ సుల్తాన్ యొక్క చరిత్రను తిప్పి వేరేతీరంగా చెప్తున్నారుటిప్పు సుల్తాన్ ఆంగ్లో మైసూర్ యుద్ధాలలో బ్రిటి సైన్యాలకు వ్యతిరేకంగా దీర్ఘకాలం పోరాడారు బ్రిటీష్ వారిని ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దౌత్య ప్రయత్నాలు చేశారు. 1799 జరిగిన నాలుగో ఆంగ్లో మైసూర్ యుద్ధంలో మైసూర్ పతనం తర్వాత రాజ్యం బ్రిటిష్ వారి నియంత్రణలోకి వెళ్ళింది.టిప్పు సుల్తాన్ ఆర్థిక పరిపాలన వ్యవసాయం పట్టు పరిశ్రమ వాణిజ్య నాణేల వ్యవస్థలో సంస్కరణలు చేపట్టారు.కావున టిపూ సుల్తాన్ చరిత్రను మన హిందూ యువకులు గాని ముస్లిం యువకులు గాని చదివి తమ యొక్క మానత్వాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. వారు చెప్పారు ఆ పార్టీ చెప్పింది ఈ పార్టీ చెప్పింది వినక పుస్తకాలు చదివి మహా యోధుల చరిత్రను స్వయంగా చదవాలని యువకులకు తెలిపారు.

12 ఏళ్ల నిరీక్షణకు తెర.. తండావాసుల సమస్య పరిష్కారానికి ముందడుగు!

ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగల తొలగింపునకు చర్యలు.. విద్యుత్ లైన్ మార్పు కోసం స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభం .

నర్సింహుల పేట హమారా చార్మినార్ న్యూస్ నవంబర్ 19.

నర్సింహులపేట గ్రామ పంచాయతీ పరిధిలో గత 12 ఏళ్లుగా ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిచ్చిరామ్ తండా, తీర్మా తండా వాసులకు ఎట్టకేలకు ఊరట లభించనుంది. తండావాసుల దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి గ్రామ ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవడంతో విద్యుత్ లైన్ మార్పు పనులకు ముందడుగు పడింది.గతంలో పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో తండా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో యువ నాయకుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, నర్సింహులపేట గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య, వార్డు సభ్యులు శ్రీను ప్రత్యేక చొరవ చూపి తండావాసుల సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ప్రస్తుత గ్రామ సర్పంచ్ సహకారంతో విద్యుత్ లైన్‌ను మార్పు చేసేందుకు అవసరమైన విద్యుత్ స్తంభాలను దించే పనులు చేపట్టారు.ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా



ముందస్తు చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 12 ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తమ సమస్యపై ప్రజాప్రతినిధులు స్పందించి పనులు ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిచ్చిరామ్ తండా, తీర్మా తండా నాయకులు, గ్రామస్తులు యువ నాయకుడు రమేష్ నాయక్‌తో పాటు మాజీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య, వార్డు సభ్యులు శ్రీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపడం అభినందనీయమని తండావాసులు పేర్కొన్నారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ తీగల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఈ సందర్భంగా



PRGI No. : TGTEL/26/A1259 హమారా చార్మినార్ వార్త పత్రిక తెలుగు దినపత్రిక HAMARAA CHARMINAR VARTAPATRIKA TELUGU DAILY

Edited, Published and owned by MOHAMMAD FEROZ , Published at : H NO 11-74,MADARAM TOWNSHIP MANCHIERIAL (Dist)TELANGANA .Printed at NALIVELI EXPRESS, H NO 1-1-A 9 T-10,MAIN ROAD,PATTIKONDA ,KURNOOL (Dist),Andhra Pradesh. PRGI Registration No : TGTEL/26/A1259 Editor : MOHAMMAD FEROZ Email: